# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ.26.11-2018.**

## <u>ఇంటర్‌నేషనల్ ఇన్విటేషన్ వెటరన్స్ బాస్కెట్ బాల్ చాపియన్ షిప్ పోటీలలో బంగారు పతకం సాధించి ప్రతిభ చూపిన ఎస్.ఐ శ్రీ ఐ.శ్రీనివాసరావు గారిని అభినందించిన పోలీస్ కమీషనర్‌గారు</u>

ది.08.11.2018 నుండి 11.11.2018 వరకు ధామి స్పోర్ట్సు మేనేజ్ మెంట్ కజికిస్థాన్ మరియు ఆల్‌మాటి బాస్కెట్ బాల్ అసోసియేషన్స్ కజికిస్థాన్ వారు కజికిస్థాన్‌లో **ఇంటర్‌నేషనల్ ఇన్విటేషన్ వెటరన్స్ బాస్కెట్ బాల్ చాపియన్ షిప్ పోటీలు** నిర్వహించడం జరిగింది. ఈ వెటరన్స్ బాస్కెట్‌బాల్ చాపియన్ షిప్ పోటీలో యమ్.బి.కె ఆల్‌మాటిస్కి కజికిస్థాన్, వివారొ, ఆర్‌మెనియా, మీరజ్‌మాస్టర్స్ ఆల్‌మాటి, కజికిస్థాన్, తాష్కన్ క్లబ్, ఉజిబిగిస్తాన్, ప్రెసిడెంటియల్ బాస్కెట్ బాల్ క్లబ్, ఆస్థానా, కజికిస్థాన్ హూప్‌స్టార్ క్లబ్ ఇండియా టీముల వారు పాల్గొన్నారు. ఇందులో హూప్‌స్టార్ క్లబ్ (హైదరాబాద్) ఇండియా టీము బాస్కెట్ బాల్ విభాగంలో విజయవాడ పోలీస్ కమీషనరేట్‌లో సిటీ స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఐ.శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు.

ఈ బాస్కెట్ బాల్ పోటీలలో ఫైనల్స్‌లో మీరజ్‌మాస్టర్స్ ఆల్‌మాటి కజికిస్థాన్ మరియు హూప్‌స్టార్ క్లబ్ (హైదరాబాద్) ఇండియా టీములు తలపడగా 68-62 తేడాతో హూప్‌స్టార్ క్లబ్ (హైదరాబాద్) ఇండియా టీము వారు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచారు.

ఈ సందర్భంగా ది.26.11.2018న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి కార్యాలయంలో అభినందించడంతో పాటు కృషి, దీక్ష, పట్టుదలతో బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొని తనదైన శైలిలో ప్రతిభ చూపి అంతర్జాతీయ స్థాయిలలో విజయాలు సాధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప చేసేలా గుర్తింపు తెచ్చి బంగారు పతకాన్ని సాధించిన విజయవాడ, స్పెషల్ బ్రాంచ్ నందు విధులు నిర్వహిస్తున్న శ్రీ ఐ.శ్రీనివాసరావును నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-2 ఏడిసిపి శ్రీ నవాబ్ జాన్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ యల్.టి.చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ రమేష్ బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

--xx--